GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల/నియోజక వర్గం/ జిల్లా స్థాయి విలేకరులు/మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు. వివరాలకు కోసం: 8919710365, 7382990365, 8498972434 కాల్/మెసేజ్ చేయండి.

GSTIN:36FKPS1308P1ZX

టి-మీడియా సామాజికం... ప్రజల పక్షం...

epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 354 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 03.07.2025 | పేజీలు :3

# సొసైటీకి బై.. ప్రైవేట్ కీ సై




- సిబ్బందికి అందని వేతనాలు
- అమలుకాని నెలరోజుల వేతనం డిపాజిట్







**నమ్మకమైన సంస్థగా, సంక్షేమ కార్యక్రమాలే లక్ష్యంగా ఏర్పాటైన వారధి సొసైటీ కొన్నేళ్లుగా ఔట్ సోర్సింగ్ (పొరుగు సేవల) ఉద్యోగుల ఏజెన్సీకి సంబంధించిన విధులను విజయవంతంగా నిర్వహిస్తూ వచ్చింది. కొత్తప్రభుత్వం కొలువుదీరిన తర్వాత వారధి సొసైటీపరిధిలోని ఉద్యోగుల సంఖ్యను తగ్గించి, ప్రైవేట్ ఏజెన్సీలకు పెద్దపీట వేస్తున్నట్టు తెలుస్తున్నది. ఓ కీలక ప్రజాప్రతినిధి, తన అనుచర ప్రైవేట్ ఏజెన్సీకి ప్రయోజనం కలిగించేందుకు ఒత్తిడి చేస్తున్నట్టు తెలిసింది. మూడు నెలల క్రితమే పెద్ద సంఖ్యలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను జిల్లా పరిధిలోని ప్రైవేట్ ఏజెన్సీ పరిధిలోకి బదలాయించినట్టు తెలుస్తుండగా, మూడు నెలలైనా ఒప్పందం చేసుకోకపోవడంతో వేతనాలు కూడా అందని పరిస్థితి నెలకొన్నది. దీనిపై ఉద్యోగులు ఆందోళన చెందుతుండగా, బదలాయింపుపై అధికారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నది.**

**టి మీడియా, జూలై 2, జగిత్యాల :** ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయలేని పరిస్థితుల్లో కొన్ని దశాబ్దాల క్రితం నుంచి ప్రభుత్వాలు కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగులను నియమించుకుంటూ వచ్చిన విషయం తెలిసిందే. కొన్నేండ్ల తర్వాత కాంట్రాక్టు ఉద్యోగులు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలన్న డిమాండ్లను ముందుకు తీసుకురావడంతో ప్రభుత్వాలు చిక్కుల్లో పడ్డాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య ఎలాంటి లావాదేవీలు లేకుండా, భవిష్యత్తులో తాత్కాలిక ఉద్యోగులతో న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు ఔట్ సోర్సింగ్ విధానం తీసుకువచ్చాయి. తర్వా త ఈ విధానంలోనూ మార్పులు చేస్తూ తాత్కాలిక ఉద్యోగులను ఏజెన్సీల ద్వా రా రిక్రూట్ చేసుకుంటే ప్రభుత్వానికి ఎలాంటి సమస్యలు రావని భావించి, ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టాయి.విద్య వైద్యం మొదలు అన్ని శాఖల్లోనూ ఇలా నియమించుకునే వ్యవస్థ తయారైంది. ఈ రిక్రూట్‌మెంట్ కోసం ప్రభుత్వం ఎం ప్యానల్‌మెంట్‌ను విధానాన్ని రూపొందించింది. సంబంధిత ఏజెన్సీలు అందులో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఎం ప్యానెల్‌మెంట్ నిబంధన ల ప్రకారం ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఎంపిక చేసుకున్న ఉద్యోగులకు వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, తదితరమైన వాటిని సమకూర్చుతాయి. వీటికి సంబంధించిన డబ్బులను ప్రభుత్వాలు నెలనెలా ఈ ఏజెన్సీలకు చెల్లిస్తాయి. వేతనంపై 8 శాతం కమీషన్‌ను ప్రభుత్వం ఏజెన్సీలకు అదనంగా చెల్లిస్తుంది. ఔట్ సోర్సింగ్ విధానంలో విపరీతమైన లాభాలు కనిపించడంతో అనేక ఏజెన్సీలు పుట్టుకొచ్చాయి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బాధ్యతలు పొందిన ఏజెన్సీలు ఈ ప్రక్రియలో అనేక అవకతవకలకు పాల్పడడం ప్రారంభించాయి. పోస్టుకు సంబంధించి అర్హతలు లేని ఉద్యోగులను నియమించడం, వారికి వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ లాంటివి చెల్లించకపోవడంతో అనేక సమస్యలు తలెత్తాయి.

### ప్రభుత్వ ఆధీనంలోనే ఎంపిక

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఎంపిక, తదితర అంశాలన్నీ ఏజెన్సీల చేతుల్లో ఉండడం వల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని గుర్తించిన ప్రభుత్వం నిబంధనలు మార్చింది. ఏ శాఖలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయో నోటిఫై చేసి, ఆ పోస్టులకు సంబంధించిన ఎంపిక పూర్తి చేసిన తర్వాత వారి జాబితాను ప్రైవేట్ ఏజెన్సీలకు పంపించి, సంబంధిత శాఖ ఉన్నతాధికారి (ప్రిన్సిపల్ ఎంప్లాయర్)తో ఒప్పందం చేసుకునే పద్ధతిని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత ప్రైవేట్ ఏజెన్సీలకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను చెల్లిస్తూ వస్తున్నది. అలాగే, ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి సంబంధించి ఈపీఎఫ్, ఈఎస్ఐని సైతం ప్రభుత్వం, కార్మికుడి ఉమ్మడి భాగస్వామ్యంతో చెల్లిస్తూ వస్తున్నది.

అలాగే, ఎందరు ఉద్యోగులను ఏజెన్సీ కలిగి ఉందో వారికి సంబంధించిన ఒక నెల వేతనాన్ని ప్రభు త్వం వద్ద సెక్యూరిటీగా పెట్టాలని నిబంధన పెట్టింది. వేతనాల చెల్లింపు బాధ్యతలను కలెక్టర్లకు అప్పగించిన ప్రభుత్వం, ఏజెన్సీలతో ఒప్పందాలు, ఉద్యోగుల మంచి చెడులు చూస్తే బాధ్యతను ఉపాధి కల్పన శాఖకు కట్టబెట్టింది. ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ వ్యవస్థను కొంత సంస్కరించినా, చాలా చోట్ల ప్రైవేట్ ఏజెన్సీలు తమ పరిధిలోని ఉద్యోగులను దోపిడీకి గురిచేస్తూనే ఉన్నాయి.

### ప్రైవేట్ ఏజెన్సీకి అందలం

జగిత్యాల జిల్లాలో ఈ యేడాది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో వారధికి టాటా చెప్పి, ప్రైవేట్ ఏజెన్సీకి పెద్దపీట వేసినట్టు తెలుస్తున్నది. జిల్లాలోని వివిధ శాఖల్లో 400లకు పైగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తుండగా వారధి పరిధిలో 350కి పైచిలుకు, మరో 12 ప్రైవేట్ ఏజెన్సీల పరిధిలో మిగతా వారు పనిచేస్తున్నారు. వారధి పరిధిలోని వారికి ప్రతి నెలా ప్రభుత్వం నుంచి 3.50 కోట్ల వేతనాలను కలెక్టర్ ద్వారా చెల్లిస్తూ వస్తున్నారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న జిల్లాకు చెందిన ఒక కీలక ప్రజాప్రతినిధి, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వారధి పరిధి నుంచి తొలగించి, తనకు సంబంధించిన ఒక ప్రైవేట్ ఏజెన్సీకి ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నట్టు సమాచారం.

కొద్దిరోజులపాటు అధికారులు ప్రైవేట్ ఏజెన్సీకి ఇస్తే ఉద్యోగులకు ఇబ్బందులు వస్తాయని, చెల్లింపులు సరిగా జరగకపోవచ్చని, 350 మంది ఉద్యోగులకు సంబంధించి ప్రైవేటు ఏజెన్సీకి ప్రతి నెలా 8 శాతం కమీషన్ చెల్లించాల్సి వస్తుందని, ఇలా ఏటా దాదాపు 4 కోట్లు ఇవ్వాల్సి వస్తుందని, వారధికి ఇచ్చే కమీషన్ ద్వారా చేసే కలెక్టరేట్ల కార్యనిర్వహణ, నిరుపేద విద్యార్థులకు సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోతాయని ప్రజాప్రతినిధికి నచ్చజెప్పేందుకు ప్రయత్నించినట్టు తెలుస్తున్నది. అయితే, సదరు కీలక ప్రజాప్రతినిధి ఎట్టి పరిస్థితిలోనూ కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న వారధికి ఇవ్వడానికి వీలు లేదని, తనకు సంబంధించిన ప్రైవేట్ ఏజెన్సీకే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కేటాయించాలని పట్టుబడట్టంతో మూడు నెలల క్రితం కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి వారధి పరిధిలోని ఉద్యోగులందరినీ ప్రైవేట్ ఏజెన్సీ పరిధిలోకి బదలాయించారు.

### ఆందోళనలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

వారధి నుంచి ప్రైవేట్ ఏజెన్సీ పరిధిలోకి మార్చడంతో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. చాలా శాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ ఉద్యోగులు జిల్లా ఉన్నతాధికారులను కలిసి తమను వారధి పరిధిలోనే ఉంచాలని వినతిపత్రాలు ఇస్తూ ఇచ్చారు. అయినా, ప్రజాప్రతినిధి ఒత్తిడితో మార్పులు జరగడంతో ఉద్యోగులు, వారికి సంబంధించిన శాఖ అధికారులు (ప్రిన్సిపల్ ఎంప్లాయర్)లు సైతం ప్రైవేట్ ఏజెన్సీతో ఒప్పందం చేసుకునేందుకు ఆలస్యం చేస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ విషయం గురించి అడిగితే ఇంకా తమ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు తమ శాఖ నుంచి ఈ ఆర్థిక సంవత్సరం రెన్యువల్ రాలేదని, వచ్చిన తర్వాత ఒప్పందం చేసుకుంటామని చెబుతున్నట్టు తెలుస్తున్నది.మూడు నెలలుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నా.. ప్రైవేట్ ఏజెన్సీతో చాలా శాఖలు ఒప్పందం చేసుకోకపోవడంతో ఉద్యోగులకు వేతనాలు సైతం అందని పరిస్థితి నెలకొంది. అయితే, మూడు నెలలకు సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన వేతన నిధులను ప్రైవేట్ ఏజెన్సీకి చెల్లించినట్టు సమాచారం. ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌తో ఒప్పందాలు కాకపోవడంతో ఉద్యోగులకు సంబంధించిన నెలరోజుల డిపాజిట్‌ను సైతం ప్రైవేట్ ఏజెన్సీలు చెల్లించలేదని, ఇది దేనికి దారితీస్తుందోనని జిల్లా అధికారులు వాపోతున్నారు. వారధికి బాధ్యతలు ఉన్నప్పుడు తమకు ఇబ్బందులు లేవని, ఇప్పుడు తమ పరిస్థితి ఏంటోనని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడే వారధి

గతంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన నీతూ కుమారి ప్రసాద్ ఏజెన్సీల దోపిడీకి చెక్ పెట్టేందుకు వారధి సంస్థను ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, రిటైర్డ్ ఉద్యోగి కన్వీనర్‌గా ఈ వారధి పనిచేయడం ప్రారంభించింది. ఈ క్రమంలో వారధి సంస్థ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు నెలనెలా వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ, తదితర సౌకర్యాలు కల్పించే విషయంలో పూర్తి బాధ్యత తీసుకున్నది. ఏజెన్సీకి వచ్చే 8 శాతం కమీషన్‌ను సైతం స్వచ్ఛంద కార్యక్రమాలకు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణకు వినియోగించాలని తీర్మానించారు. జిల్లాల పునర్విభజన తర్వాత సైతం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో సింహభాగం వారధి పరిధిలోనే ఉంటూ వచ్చింది.

# ఎవరుంటే మంచి ఆలోచించాలి

- సీఎం చంద్రబాబు
- కుప్పంలో పర్యటించిన సీఎం చంద్రబాబు



**టి మీడియా, జూలై 2,కుప్పం :** తాను అభివృద్ధిని ఒక యజ్ఞం తరహాలో చేస్తుంటే కొందరు రాక్షసుల్లా ప్రజలకు ఆ ఫలితాలు అందకుండా భగ్నం చేస్తున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని రకాలుగా అడ్డుపడినా ప్రజలకు సంక్షేమ ఫలితాలు అందించడమే తన లక్ష్యమని అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా సీఎం చంద్రబాబు కుప్పంలో పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కుప్పాన్ని స్వర్ణ కుప్పంగా మారుస్తామన్నారు. ప్రజలు కులమతాలు చూడకుండా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలితాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు.స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా రూ.12,093 కోట్ల విలువైన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీం చంద్రబాబు ప్రారంభించారు. 3041 మంది లబ్ధిదారులకు కొత్తగా పింఛన్లు 1387 మంది దివ్యాంగులకు ఉపకరణాలను అందించారు. అనంతరం తుమ్మిశిలో నిర్వహించిన 'ప్రజావేదిక' సభలో చంద్రబాబు మాట్లాడారు. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తామని చంద్రబాబు తెలిపారు. 3890 కోట్ల రూపాయలతో హంద్రీనీవా పనులు పూర్తి చేస్తున్నామని కుప్పంలో చివరి ఆయకట్టు వరకూ నీళ్లు తీసుకువస్తామన్నారు.ప్రతీ ఇంటిలోనూ వంట గ్యాస్: ఈ ఏడాదిలోనే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు పారిస్తామని భరోసా ఇచ్చారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా రహదారులను సీసీ, బీటీ రోడ్లుగా మారుస్తున్నామన్నారు. కుప్పం నియోజకవర్గంలో ప్రతీ ఇంటిలోనూ వంట గ్యాస్ ఉందన్నారు. అభివృద్ధి చేసే వారికి మాత్రమే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుందని, అప్పు చేసి సంక్షేమం చేస్తామనటం ఏం పరిపాలన అని ప్రశ్నించారు. ప్రజలంతా ఆశీర్వదించడం వల్లే ఏడాదిగా సుపరిపాలనను రాష్ట్రంలో అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.ఒకటో తారీఖు వస్తే గ్రామాల్లో పండుగ వాతావరణం ఉందన్న సీఎం చంద్రబాబు దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా రూ.4000 పింఛన్ ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే డబుల్ సంక్షేమాన్ని ఇచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఉద్ఘాటించారు. ఏ ప్రభుత్వం ఉంటే తమకు మంచి జరుగుతుందో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రౌడీయిజం చేసేవారికి వారి జీవితంలో అదే చివరి రోజని చంద్రబాబు హెచ్చరించారు. నాయకుడంటే ఆదర్శంగా ఉండాలని కాని నేడు రాజకీయాలు నేరస్థులమయం అయ్యాయని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.

# మరో ఐదురోజులు వానలే

**-వెల్లడించిన వాతావరణశాఖ..!**

**టి మీడియా, జూలై 2,-హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడుతాయని హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వానలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది.శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా గడిచిన 24గంటల్లో నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్, సిద్దిపేట, వరంగల్, మహబూబాబాద్, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, వికారాబాద్, రంగారెడ్డి సహా పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా కొత్తగూడెం జిల్లా పాల్వంచలో 8.6, బూర్గంపాడ్‌లో 7.6, మహబూబాబాద్ జిల్లా గార్లలో 8.5, బయ్యారంలో 6.4 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

# ఇంటర్మీడియట్ దశ కీలక మైనది

**-ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**



**టి మీడియా, జూలై 2,-హైదరాబాద్ బ్యూరో :** పదవ తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 10 వ తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తున్నప్పటికీ ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల కారణాలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి విద్యా శాఖపై సమీక్ష నిర్వహించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున, ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం అందించాల్సిన అవసరం ఉందని సీఎం గారు అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9 వ తరగతి నుంచి 12వ తరగతి వరకు అమలు చేస్తున్నారని, అందువల్ల అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు వివరించారు.అలాంటి రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి గ ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్యను పటిష్టపరచడానికి శాసనసభలోనూ చర్చకు పెడతామని, ఇంటర్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నమూనాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండవపాఠశాలకుసంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలనిఆదేశించారు.వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం నిర్మాణ నమూనాను పరిశీలించిన ముఖ్యమంత్రి పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు , ఉన్నతవిద్యా మండలి చైర్మన్ తో పాటు విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మొదటి విడతలో ఇండ్లు

**మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**




**టి మీడియా, జూలై 2, ఖమ్మం:** నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు బుధవారం రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ఎదుగుదలను

మిగతా 3లో..

## పోలీస్ ప్రొటెక్షన్‌తో యూరియా టోకెన్ల పంపిణీ లు



**టి మీడియా, జూలై 2,ఆర్మూర్ టౌన్:** పోలీస్ శాఖ అధికారుల ప్రొటెక్షన్ మధ్య వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు యూరియా టోకెన్లు వ్యవసాయ సొసైటీ కార్యాలయంలో అందజేస్తున్నారు. ఆర్మూర్ పట్టణంలోని సొసైటీలో రైతులు మంగళవారం ఆందోళన చేసిన విషయం తెలిసిందే. వ్యవసాయ శాఖ అధికారులు సొసైటీ కార్యాలయం ముందు బుధవారం రైతులు కూడా భారీగా చేరుకున్నారు. దీంతో రైతులకు పోలీస్ బందోబస్తు మధ్య వ్యవసాయ శాఖ అధికారులు యూరియా టోకెన్లు అందజేశారు.వర్షాకాలం ఉందని తెలిసి కూడా అధికారులు యూరియాను డంపు చేసుకోకపోవడం తోనే ఈరోజు ఇలాంటి సమయం వచ్చిందని పలువురు రైతులు మండిపడుతున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నామని ఇక్కడి అధికారుల ఉన్నతాధికారులకు చెబుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కానీ తమకు సొసైటీలలో యూరియాను అందించడంలో అధికారులు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా పంపిణీపై అధికారులు నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మా డబ్బులు ఎప్పుడు వస్తాయి

**- సమగ్ర కుటుంబ సర్వే సిబ్బంది ఎదురుచూపులు**



**టి మీడియా, జూలై 2,%-%హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్వహించింది. సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఎన్యుమరేటర్లకు, సూపర్‌వైజర్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ప్రత్యేకంగా గౌరవ వేతనం ఇస్తామని ప్రకటించింది. సర్వే జరిగి 8 నెలలు కావొస్తోంది. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వారి బ్యాంకు అకౌంట్లో నగదు విడుదల చేయలేదు. వారు ఎంపీడీఓ కార్యాలయాలు, బల్దియా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. పారితోషికం విడుదల చేయాలని కోరుతున్నారు.

**సార్ మా డబ్బులు ఎప్పుడు వస్తాయంటూ ఆరా ?**

తెలంగాణ ప్రభుత్వం గత సంవత్సరం నవంబరులో సామాజిక ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వే చేపట్టింది. అనంతరం డిసెంబరులో ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే చేసేందుకు ఎన్యుమరేటర్లకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున పారితోషికం ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సూపర్‌వైజర్లకు ఒక్కొక్కరికి రూ.12,000, డేటా ఎంట్రీ ఆపరేటర్లలో ప్రభుత్వ ఉద్యోగులు అయితే రోజుకు రూ.350 చొప్పున, అదే ప్రైవేటు ఆపరేటర్లయితే ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసిన ఒక్కో దరఖాస్తు ఫారంనకు రూ.30 చొప్పున చెల్లించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. నగదు విడుదల కాకపోవడంతో ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆర్థిక ఇబ్బందులతో ఎంపీడీఓ, బల్దియా ఆఫీస్? ల చుట్టూ తిరుగుతున్నారు. సార్ మా డబ్బులు ఎప్పుడు వస్తాయంటూ ఆరా తీస్తున్నారు.

## కమీటీ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, జులై 2, వనపర్తి బ్యూరో :** నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమీటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్, కె వెంకట్ గౌడ్, మాదారి భోజరాజు, జి వెంకటేష్, ఎడవల్లి వీరప్ప, చిన్నమ్మ థామస్, ఖామర్ రహిమాన్ అందరు కలిసి ఎమ్మెల్యే మేఘా రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఎమ్మెల్యే ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమీటీ సభ్యులను గౌరవంగా శాలువాలతో సత్కరించి మీకు ఇచ్చిన బాధ్యతలను గుర్తించి ప్రజలకు ఉపయోగకరమైన ప్రయోజనాలు పొందుటకు తమ వంతు సహకారాన్ని నిరుపేదలకు సహకరించి వారికి ప్రభుత్వం ద్వారా చట్టపరమైన అంశాలపై మీరు అవగాహన కల్పించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సభ్యులను కోరారు. గ్రామస్థాయిలో మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించుటకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులతో త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని అన్ని అంశాలపై క్షుణ్ణంగా చర్చించుకుందామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ట్రైనింగ్ కోఆర్డినేటర్ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సహాయక చర్యలు



**టి మీడియా, జూలై 2,పటాన్ చెరు :** పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమ వద్ద మూడో రోజు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సోమవారం(జూన్? 30) ఉదయం పరిశ్రమలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య ప్రస్తుతం 36కు చేరింది. గాయపడిన 34 మందిని నగర శివార్లలోని వివిధ ఆసుపత్రుల్లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో మొత్తం 143 మంది పనిచేస్తున్నట్లు అక్కడివారు చెబుతున్నారు.

**సహాయక చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్**

భవనం శిథిలాలను పూర్తిగా తొలగిస్తేనే కనిపించకుండా పోయిన వారి వివరాలు లభిస్తాయని అంటున్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యల్లో నిరంతరం తీవ్రంగా శ్రమిస్తున్నారు. భారీ క్రేన్లు, జేసీబీల సాయంతో శిథిలాలను ఒక్కొక్కటిగా తొలగిస్తున్నారు.

**ప్రమాదం గురించి అడిగి తెలుసుకుని :** సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకు 36 మంది మరణించారని, ఇంకా 11 మంది కార్మికుల ఆచూకీ లభించడం లేదని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. పేలుడు సంభవించిన ప్రాంతాన్ని ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, సీనియర్ నేత జగ్గారెడ్డితో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. విపత్తు నిర్వహణ సిబ్బందిని అడిగి ప్రమాదం గురించి తెలుసుకున్నారు. బాధితుల బంధువులు, కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. **18 మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు :** ఆచూకీ గల్లంతైనవారు బతికే అవకాశాలు తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. 18 మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆసుపత్రుల్లో ట్రీట్?మెంట్? పొందుతున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితి కాస్త నిలకడగా ఉందని తెలిపారు. సిగాచీ కంపెనీ యాజమాన్యం ప్రమాద స్థలికి వచ్చిందని వారితో చర్చించినట్లు దామోదర రాజనర్సింహ వెల్లడించారు.



## జీవితాల్లో వెలుగులు నింపిన బి.వి పట్టాభిరామ్

**టీ మీడియా, జులై 2, వనపర్తి బ్యూరో :** తన గళం కలం ద్వారాబిలక్షల/కోట్ల మంది జీవితాల్లో వెలుగులు నింపి మంగళవారం స్వర్గస్తులైన ప్రముఖ సైకాలజిస్ట్ కీర్తిశేషులు బి.వి పట్టాభిరామ్ కి వసతి గృహ సంక్షేమ అధికారి పసుల సత్య నారాయణ యాదవ్ బుధవారం శ్రద్ధాంజలి ఘటించారు. ప్రభుత్వ ఎస్సీ కళాశాల బాలుర వసతిగృహం వనపర్తిలో బుధవారం మార్నింగ్ ప్రేయర్ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్ బి.వి. పట్టాభిరామ్ అకాల మరణానికి నివాళి అర్పిస్తూ, వారి రచనలు విద్యార్థులకు పరిచయం చేస్తూ ప్రతి విద్యార్థి వారి ఒక పుస్తకాన్ని తప్పనిసరిగా చదవాలంటూ సంక్షేమ అధికారి సూచించారు. అనంతరం విద్యార్థులకు ఇడ్లీలు వడ్డిస్తూ, వారితో కలిసి టిఫిన్ చేశారు.

## ప్రభుత్వ బ్లడ్ సెంటర్ లో రక్తదానం



**టీ మీడియా, జులై 3, వనపర్తి బ్యూరో :** వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సిఎస్ ఆర్ఎంఓ రెడ్డి కుమారి కోడలు సంహిత రెడ్డి, వనపర్తి మేజిస్ట్రేట్ / జూనియర్ సివిల్ జడ్జి, కార్తిక్ రెడ్డి సతీమణి నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం వనపర్తి జనరల్ ఆస్పత్రి బ్లడ్ సెంటర్ లో రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జ్యోతి, పిఆర్వో వాకిటి రమేష్, వహిదా, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

# కొండా మురళిని పిచ్చాసుపత్రిలో చేర్పించాలి

**-ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఫైర్**



**టి మీడియా, జూలై 2, వరంగల్ బ్యూరో :** ఎర్రబెల్లి ఇంట్లో పుట్టిన వారందరు ఎర్ర బల్లులు అని వ్యాఖ్యానించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుపై బీజేపీ నేత, వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మురళి మాటలను ఖండిస్తూ బుధవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. మంత్రి కొండా సురేఖ కొత్తవాడకు చెందిన ఓ మహిళను గతంలో బూతులు తిట్టిన విషయం మరిచారా..? కొండా మురళి ఓ మైనార్టీ నాయకుని మతం పేరుతో అవమానకరంగా బూతులు తిడుతూ బెదిరించి కించపరిచిన విషయం మరిచారా..? మీలాగా ఎర్రబెల్లి కుటుంబ సభ్యులు ఎవరు వ్యక్తిగత విమర్శలు చేయరని బూతులు తిడుతూ కించపరిచే వ్యాఖ్యలు చేయడం మా సంస్కృతి కాదు అన్నారు.కొండ మురళికి పిచ్చి పట్టిందని ఆయనను వెంటనే ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేర్పించాలన్నారు. రెడ్డి సామాజిక వర్గం సహకారంతో రాజకీయంగా ఎదిగి.. నేడు అదే రెడ్డి సామాజిక వర్గాన్ని బండబూతులు తిడుతున్నాడని మండిపడ్డారు. నాడు రాజశేఖర్ రెడ్డి సంకనాకి మంత్రి పదవి తెచ్చుకున్న విషయం మరిచారా? కెసిఆర్ కాళ్లు పట్టుకొని ఆనాడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులు తెచ్చుకున్నది నిజం కాదా..? నేడు రేవంత్ రెడ్డి భిక్ష తోటి మంత్రి పదవి తెచ్చుకున్నది నిజం కాదా? కొండా మురళి సమాధానం చెప్పాలని ప్రదీప్ రావు సవాల్ విసిరారు. తాను బీసీల పక్షపాతి అంటూ చేస్తున్న మాటలను ఖండించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఒక కార్పొరేటర్ ను అక్రమంగా జైల్లో పెట్టించారని, ఇటీవల మరో బీసీ కార్పొరేటర్ పై మహిళతో తప్పుడు కేసులు నమోదు చేయించి ఇబ్బందులకు గురి చేశారని ప్రదీప్ రావు గుర్తు చేశారు.బీసీలను హింసిస్తూ బీసీల కోసమే తాను పనిచేస్తున్నాను మురళి చెప్పడాన్ని జనం నమ్మడం లేదన్నారు. అటు సొంత పార్టీ నేతలను ఇటు వరంగల్ తూర్పు సామాన్య ప్రజలను ఇబ్బందులు పెడుతున్న కొండా మురళి తీరును తప్పు పట్టారు. వరంగల్ తూర్పులో గెలిచి మంత్రి పదవి దక్కించుకున్న కొండా దంపతులు తూర్పులో తట్టెడు మట్టి కూడా ఎత్తలేదని, ఎలాంటి అభివృద్ధి పనులు చేయక కేవలం విమర్శలు చేస్తూనే కాలం గడుపుతున్నారని ఆరోపించారు. వరంగల్ తూర్పు అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని కొండా మురళికి ప్రదీప్ రావు ఛాలెంజ్ చేశారు. వరంగల్ ఓసిటీలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయానికి కొండా మురళి తరచు వస్తూ అధికారిక కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటారని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగం జరుగుతున్న జిల్లా అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి ప్రోటోకాల్ లేని వ్యక్తికి యంత్రాంగం సహకరించడాన్ని తప్పు పట్టారు. కొండా మురళిని రాజకీయంగా ఎదుర్కోవడానికి తాము సిద్ధమని ఎర్రబెల్లి ప్రదీప్ రావు తేల్చి చెప్పారు.

# అసౌకర్యాల నడుమ పెట్రోల్ బంకులు

**ుగాలికి వదిలేసిన నిర్వాహకులు**

**ుప్రశ్నిస్తే బెదిరింపులు**







**టీ మీడియా, జులై 2, వనపర్తి బ్యూరో :** ఉరుకు పరుగుల జీవితం. యాంత్రిక జీవన విధానంలో పేద, మధ్య తరగతి వర్గాల్లో అధిక శాతం ప్రజలు ద్విచక్ర వాహనాలు వాడుతున్నారు. పెట్రోల్ బంకుల యజమానులు వినియోగదారులకు విధిగా అందించాల్సిన సేవలు కొన్ని ఉన్నాయి. తాగునీటి వసతి, మరుగుదొడ్లు, గాలి మిషన్ ఇలా ఈ సౌకర్యాలన్నీ బంకుల యాజమానులు ఉచితంగా అందించాల్సినవే. జిల్లా, పట్టణాలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఈ నియమాలు అమలవుతున్నాయా? అంటే లేదు అనే చెప్పాలి. బంకులలో ఎవరు కూడా వాటిని పాటించడం లేదు. ఒక్కో ఇంట్లో రెండు మూడు బైకులు సైతం ఉన్నాయి. మధ్య తరగతిలో కొద్ది మెరుగైన ఆదాయం ఉన్నా వారు సొంత కారును కలిగి ఉంటున్నారు. ఏ వాహనం నడవాలన్నా పెట్రోల్, డీజిల్ తప్పనిసరి. ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేస్తున్నారు. ఇంకా అనేక మంది కొత్త బంకులను స్థాపిస్తూనే ఉన్నారు. పెట్రోల్ బంకుల్లో కనీస వసతులు అమలవుతున్నాయా? వినియోగదారులు ఆయా బంకుల యజమానులను ప్రశిస్తున్నారా? జిల్లా వ్యాప్తంగా వందలో పెట్రోల్ బంకులు ఉన్నాయి. సగం శాతం పెట్రోల్ బంకుల్లో మౌలిక సౌకర్యాలు అమలు కావడం లేదు. పెట్రోల్ బంకులకు అనుమతి మంజూరు చేసేటప్పుడు యజమానులు 10 నియమాలను ఖచ్చితంగా పాటిస్తామని, అన్ని సౌకర్యాలు ఉండే విధంగా బంకులు నిర్వహిస్తామని సంబంధిత అధికారులకు రాతపూర్వకంగా హామీ ఇస్తున్నారు. అనంతరం వారి ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నారు. ప్రధానంగా బంకుల యజమానులు వినియోగదారులకు ఎయిర్ మిషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా వినియోగదారులకు ఉచితంగా ఎయిర్ అందించాల్సి ఉంటుంది. డబ్బులు మాత్రం అడుగవద్దు. కానీ బంకులలో అవి అసలు పని చేయడమే లేదు. బంకు వద్ద ప్రథమ చికిత్స కోసం ప్రత్యేకంగా బాక్స్ ఏర్పాటు చేసి వాటిలో ఉండే మందులపై గడువు తేదీ తప్పకుండా ఉండాలనే నిబంధన ఉంది. గడువు తేదీ అయిపోతే వాటిని వెంటనే బాక్స్ నుంచి తొలగించాలి. తాగునీరు, ఉచిత ఫోన్ సౌకర్యం, మరుగుదొడ్లు, ఫిర్యాదు బాక్స్, పెద్ద అక్షరాలతో ధరల పట్టిక, ఫైర్‌సేఫ్టీ డివైజర్స్, బిల్లు ఇవ్వడం, క్వాంటిటీ, క్వాలిటీ కోసం ఐదు లీటర్ల క్యాన్ ఇలా ప్రతి బంకులో వినియోగ దారులకు సౌకర్యాలు ఉండాలని నియమాలు ఉన్నాయి. ఈ నియమాలకు ఆయా యజమానులు వాటికి మంగళం పాడుతున్నారు

కొన్ని పెట్రోల్ బంకులలో మరుగుదొడ్లు దుర్వాసన సరిగ్గా పని చేయడం లేదు.పెట్రోల్ బంకులో నామమాత్రంగానే కేవలం నాలుగైదు సౌకర్యాలు తప్ప అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న పెట్రోల్ బంకులు ఏ ఒక్కటీ వనపర్తి జిల్లాలో లేవు. కొంతమంది నిర్వాహకులు వినియోగదారులతో సఖ్యత లేకుండా దురుసుగా వ్యవరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బంకుల్లో ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టింపులేనట్లుగా వ్యవరిస్తున్నారు. వినియోగదారులు మాత్రం అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రతీ పెట్రోల్ బంకును ఆకస్మికంగా తనిఖీలు చేసి పది సౌకర్యాలను పాటించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక వినియోగదారులు కోరుతున్నారు.



## సిగాచీ ప్రమాదం

### ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలు

**టి మీడియా, జూలై 2,పటాన్ చెరు:** మండలం పాశమైలారంలోని సిగాచీ కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతుంది. ఇప్పటివరకు 43మంది కార్మికులు మరణించగా.. ఇంకా పలువురి మృతదేహాలు లభ్యం కాలేదు. మరోవైపు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నిన్న సాయంత్రం భారీ వర్షం పడడంతో సహాయక చర్యలు నిలిచిపోగా.. ఇవాళ ఉదయం తిరిగి ప్రారంభమయ్యాయి. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించి.. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారాన్ని ప్రకటించారు. కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఇంత ఘోరం జరిగిందన్న సీఎం.. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేసి విచారణ ముమ్మరం చేశారు. ఎఫ్ఐఆర్ లో పోలీసులు సంచలన విషయాలు నమోదు చేశారు. సిగాచీ కంపెనీలో పాత మిషనరీనే ఇంకా వాడుతున్నారని.. కొత్త మిషనరీ తీసుకురావాలని ఎన్నిసార్లు చెప్పిన వినిపించుకోలేదని సాయి యశ్వంత్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని.. ఉద్యోగుల మరణాలకు కంపెనీయే కారణమని ఫిర్యాదులో తెలిపారు. దీంతో పోలీసులు ఆ దిశగా విచారణ జరుపుతున్నారు. ఎట్టకేలకు కంపెనీ ప్రతినిధులు ఘటనాస్థలానికి వచ్చినట్లు తెలుస్తోంది.మరోవైపు ఇవాళ ప్రమాద స్థలాన్ని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి.. నటరాజన్ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి పరిశీలించారు. మృతుల కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించారు. ప్రమాదస్థలం భయానకంగా ఉందని మీనాక్షి అన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

- ప్రజలకు అందుబాటులో ఉండాలి
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**టీ మీడియా,జులై 2,గోదావరిఖని :** ఎన్.టి.పి.సి లోని ప్రయివేట్ ఫంక్షన్ హాలో బుధవారం జరిగిన రామగుండం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశంలో పాల్గొన్న రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్,సంగీతం శ్రీనివాస్, హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...దళారీ వ్యవస్థ లేకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకలను అదే విధంగా పని చేయాలని అన్నారు.నా గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సంక్షేమపథకాలనుఅమలుచేయడంజరుగుతుందన్నారు.ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ,సన్న వడ్లకు రూ 500 బోనస్, రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వడ్ల కట్టింగ్ లేకుండా తడిచిన,రంగు మారిన వడ్లను కొనుగోలు చేపించడం జరిగిందిని చెప్పారు.డివిజన్ లో, గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటికి,గడపకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా వెళ్ళి ఓటు అడగాలిని అప్పుడే గెలుస్తారన్నారు.ఎమ్మెల్యే గా నేను గెలవడానికి ఎంత కష్టపడ్డారో మీరు గెలిస్తే ఎక్కువ సంతోషం నాకే ఉంటుందని తెలిపారు.మీ గెలుపు కోసం నా శాయశక్తుల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పోరేటర్లు,మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు,తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## మంత్రులుహామీలు నిలుపుకోవాలి

**-బిజెపి ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్**

**టీ మీడియా ,జూన్ 2 ,ఆత్మకూరు :** ఆత్మకూరు మండలం జూరాల గ్రామం దగ్గర బ్రిడ్జి నిర్మాణం చేయాలనిఆత్మకూరు మున్సిపల్ భాజపా ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికలలో ఆత్మకూరు గాంధీ చౌక్ లో కాంగ్రెస్ ఎన్నికల హామీల భాగంగా జూరాల గ్రామం దగ్గర బ్రిడ్జి నిర్మాణం చేపడతామని చెప్పారు మంత్రి శ్రీహరి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆత్మకూరు ప్రజలకి గాంధీ చౌక్ సాక్షిగా హామీ ఇవ్వడం జరిగింది.ఇప్పుడు కొత్తగా ప్రభుత్వం నుండి వచ్చిన జీవో నం. ఆర్ టి నం. 292 గద్వాల జిల్లా దా? అయితే ఆత్మకూరు మండలం జూరాల గ్రామం మీదుగా పోయే బ్రిడ్జి జీవో ఏదో తెలపాలని అన్నారు. ఆత్మకూరు ప్రాంతం మీద కాకుండా వేరే ప్రాంతం నుండి జీవో ఇవ్వడం జరిగింది. ఆత్మకూర్ కాంగ్రెస్ నాయకులు భాజపా నాయకులు బిడ్జి అడ్డుకున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. మేము దీన్ని ఖండిస్తున్నాము.ఆత్మకూరు పట్టణం పై ఆత్మకూరు మండలం పై అభివృద్ధిపై బిజెపికి ఉన్నంత కమిట్మెంట్ మరి ఏ ఇతర పార్టీలకు లేదు. ప్రతినిత్యం ఆత్మకూరు సమస్యల పైన పోరాడుతున్నామనిమంత్రిశ్రీహరిఅసెంబ్లీఎలక్షన్లోగెలిచినఒకనెలలోనేడివిజన్తెస్తానని అన్నారు.కానీఆత్మకూరుడివిజన్కొరకు18నెలలనుండివేచిచూస్తున్నామని,ఆత్మకూరు 100 పడకల ఆసుపత్రి, ఆత్మకూరు చెరువు - ట్యాంక్బండ్ బస్ డిపో, గురుకుల పాఠశాల, పీజీ కళాశాల కొరకు ఈ సమస్యలపై నిరంతరం పోరాడుతున్నామని,మంత్రి శ్రీహరి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. బిజెపి పైన తప్పుడు ప్రచారాలు మానుకోవాలని మిగతా హామీలు కూడా త్వరగా పూర్తి చేయాలని లేనిచో పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్బిజెపి జిల్లా నాయకులు కే ఆనంద్,ఆంజనేయులు మున్సిపల్ మాజీ ప్రధాన కార్యదర్శి మండ్ల సూరి బాలకృష్ణ, సమ్మద్ రాఘవేంద్ర రెడ్డి, రమేష్ శ్యామ్,ఆనంద్, నవీన్ పాల్గొన్నారు

## శ్రీవాణి ది ప్రభుత్వ హత్య..

**-డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు**




**టి మీడియా, జూలై 2, వరంగల్ బ్యూరో:** పరకాల మండలంలోని మల్లక్కపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణిలి కుటుంబాన్ని కలసిడాక్టర్. శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందించిన,బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గం పగడాల కాళీ ప్రసాద్ రావులి మాటాడుతూ శ్రీవాణి ఆత్మహత్యకు గల కారణాలను సమగ్రంగా విచారించి దోషులనుశిక్షించాలని, వారికుటుంబాన్ని ప్రభుత్వంఆదుకోవాలని,గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు తగిన వసతులు ఏర్పాటు చేసి వారి భవిష్యత్తుకుబాటలువేయాలని,ఇప్పటికైనా ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఇలాంటివి పురావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.వారి తో బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, పరకాల మాజీ కౌన్సిలర్ ఆర్ పి జయంతి లాల్ పట్టణ ప్రధాన కార్యదర్శులు సంగా పురుషోత్తం, బిజెపి నాయకులు మార్త బిక్షపతి, మేకల రాజా వీర్,మహిళా నాయకురాలు వెనిశెట్టి శారద, బూత్ అధ్యక్షులు ఏకు కృష్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## కాంగ్రెస్ జన సమీకరణ సమావేశం



**టీ మీడియా, జులై 2,మేడ్చల్:**ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన సందర్భంగా జులై 4న లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామ స్థాయి, డివిజన్ అధ్యక్షుల సమ్మేళన సభ విజయవంతం చేయడం కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్.ఎల్. సి బస్వరాజు సారయ్య, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కో - ఆర్డినేటర్స్ శశికళ యాదవ రెడ్డి, గజ్జెల కాంతం, ఏ -పి మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్య అతిథులుగా హెచ్ ఎ ఎల్ కాలనీ, గాజులరామారంలోని సి టీ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య నాయకులు మరియు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సభకు ముఖ్య నాయకులు అందరూ హాజరై ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జ్ ఖర్గే సందేశాన్ని అన్ని వర్గాల ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాలు, ఐ ఎన్ టియు సి,నాయకులు, ఎన్ ఏ స్ యూ ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గందరగోళంగా మారిన జూరాల బ్రిడ్జి



**టీ మీడియా, జులై 2 ,ఆత్మకూరు** :వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోతెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి మాట తప్పరు మడమతిప్పరు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రహమతుల్లా, మండల అధ్యక్షుడు ఆర్ పరమేష్, టౌన్ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, తులసిరాజ్ అన్నారు. 122 కోట్ల నిధులతోన జూరాల గ్రామం మీదుగానే బ్రిడ్జి నిర్మాణం అవుతుందనిఅన్నారు. గద్వాల జిల్లా ధరూరు నుండి నందిమల్ల గ్రామం వరకు బ్రిడ్జి అని ఒక జీవో కాపీ సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. ఈ విషయంపై చాలామంది చాలా రకాలుగా అపోహలను సృష్టిస్తున్నారని లేనిపోని రాద్ధాంతాలను తెరమీదికి తెస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ల ద్వారా మన మంత్రివర్యులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి నిధులను కూడా మంజూరు చేయించారని గుర్తు చేశారు. దీనికి సంబంధించిన జీవో కూడా విడుదల అయిందని త్వరలోనే సంబంధిత శాఖ అధికారులు ఆత్మకూరు మీదుగా జూరాల గ్రామం వద్ద బ్రిడ్జి నిర్మాణం పనులకు కొరకు కోసం పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి టెండర్ల అనంతరం పనులను మన మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి లాంఛనంగా శంకుస్థాపన చేసి ప్రారంభిస్తారని వెల్లడించారు. ఈ సమావేశంలో బండారి దామోదర్, గడ్డమీది అశోక్, రఘు గౌడ్ ,ఆర్మీ శివ, సాయి వెంకట్, వడ్డేమన్యం అన్వర్ పాష,మల్లేష్ , జహంగీర్, గాలి పంపు శీను కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.లి



## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

**టీ మీడియా, జులై 2 ,ఆత్మకూరు :**ఆత్మకూరు మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహమతుల్లా మున్సిపాలిటీ అధ్యక్షులు నల్గొండ శీను,గణేష్, షబ్బీర్, చికెన్ వెంకటన్న, వీర్లదిన్నె శీను బుచ్చన్న,గాలి పంపు శీను తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

**టీ మీడియా, జులై 3, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం చందాపురం గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పని చేస్తున్న చల్మారెడ్డి ఆకస్మికంగా మృతి చెందడంతో బుధవారం జిల్లా డిఆర్డిఓ, ఎంపీడీవో రాఘవ 20,000 వేల రూపాయలు ఇవ్వడం జరిగినది. ఏపీఓ సుకన్య, మండల ఫీల్డ్ అసిస్టెంట్లు నిరంజన్ గౌడ్,నయూమ్ పాషా, మాధవి, బాలయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి,విజయభాస్కర్ రెడ్డి, రామకృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ సుజాత, గోవింద్, ముఖిదు, పార్వతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## యూరియా సరిపడా ఉంది..

**- డీఏవో కల్పన**

**టి మీడియా, జులై 2,మంచిర్యాల బ్యూరో :** జిల్లాలో సాగుచేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యసాయ అధికారి కల్పన తెలిపారు. ఆమె నెన్నెల లోని ఎరువులు దుకాణాల వద్ద మంగళవారం కొందరు రైతులు క్యూ లైన్ లో ఘర్షణకు దిగారు. దీంతో ఆమె బుధవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా రైతులకు కావాల్సిన యూరియా ను అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ఇప్పుడే విత్తనాలు వేస్తున్నారని, ఎరువులు వేసే సమయం రాలేదన్నారు.రైతులు ముందస్తుగా యూరియా ను కొనుగోలు చేసి పంటపోలల్లలో నిల్వ చేసుకుంటున్నారని, దానికోసం అందరు రైతులు ఒకేసారి రావడం తో కొంత ఇబ్బంది పడ్డారని చెప్పారు. జిల్లా రైతులకు సరిపడా యూరియా ఆయా కేంద్రాలకు విడుతల వారీగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రతీ నెల రైతులకు అవసరమున్నా ఎరువులు హకా, మార్క్ ఫెడ్ ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ డీలర్ల వద్ద సైతం యూరియా ఉందని చెప్పారు.ఇప్పటి వరకు జిల్లాలో 7000వేల మెట్రిక్ టన్నులు అందిచామని, ఇంకా 5000 వేల టన్నులు వస్తుందని పేర్కొన్నారు. యూరియా ను బ్లాక్ చేసినా, అధిక ధరలకు అమ్మినా చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట ఏడీఏ సురేఖ, ఏ వో సృజన ఉన్నారు.

# అనాధలకేదీ భరోసా..



**ఆయుష్మాన్ కార్డులకు నోచుకోని చిన్నారులు**

**టి మీడియా, జూలై 2,కరీంనగర్ :** దిక్కుమొక్కు లేని పిల్లలకు మా ప్రభుత్వమే పెద్దదిక్కుగా ఉంటుందంటూ అధికార నేతలు చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. జిల్లాలో వేల సంఖ్యలో అనాథ పిల్లలుంటే కేవలం వందల సంఖ్యలో మాత్రమే సంక్షేమ నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా పిల్లలందరికీ సంక్షేమ పథకాలు అందక అనేక మంది చిన్నారులు ఆపన్న హృదయాల కోసం ఎదురుచూస్తున్నారు. తల్లి, తండ్రి లేని వారు, తల్లి లేదా తండ్రి లేని వారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులు, పద్దెనిమిదేళ్లలోపు బాలలకు ఆశ్రయం కల్పించేందుకు శిశుగృహ, బాలసదనంతో పాటు సంక్షేమ వసతిగృహాలు జిల్లా సంక్షేమశాఖ ఆధీనంలో కొనసాగుతున్నాయి.ఐదేళ్లు నిండిన అనంతరం వీరికి చదువు చెప్పించటంతో పాటు ఆలనా, పాలన కూడా ప్రభుత్వమే చూసుకుంటుంది. వయసుతో పాటు వారు చదివే చదువుకనుగుణంగా సంక్షేమ వసతి గృహాల్లో చేర్చుతూ విద్యాబోధన చేయిస్తున్నట్లు పేర్కొంటున్నా, జిల్లాలో మాత్రం అనాథ పిల్లలకు సరైన సేవలందటం లేదనే విమర్శలు వస్తున్నాయి. నామమాత్రంగా కొద్దిమందిని మాత్రమే ఎంపిక చేస్తున్నట్లు ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులను బట్టి స్పష్టమవుతోంది. సంరక్షణతో పాటు కల్పించే సౌకర్యాలపై కూడా నిర్లక్ష్యం కనబరుస్తున్నట్లు వారికందిస్తున్న ఆరోగ్య సేవలను బట్టి తేటతెల్లమవుతోంది. ఆరోగ్య శ్రీ (ఆయుష్మాన్ భారత్) కార్డులతో పాటు అనాథలుగా ధృవీకరించే పత్రాలు కూడా అందించకపోవటంతో పైచదువులకు వెళ్తున్న వారు నానా ఇబ్బందులు పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వివిధ రకాలుగా తల్లితండ్రులను కోల్పోయిన వారు, తల్లిదండ్రులు విడిపోయిన వారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాలల నుంచి జిల్లాలోని ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ టీముకు వేయికి పైగా ధరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తుండగా, అధికారులు మాత్రం 300 వచ్చినట్లు పేర్కొంటున్నారు. వీటిలో 200 మందికి మాత్రమే మిషన్ వాత్సల్య పథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక సాయం అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరీ చేసినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. సాయమందిన వారిలో 99 మంది బాలికలుండగా, 101 మంది బాలురు ఉన్నారు. వీరిలో వెనుకబడిన తరగతుల సామాజిక వర్గానికి చెందిన వారు 109 మంది, షెడ్యూలు కులాలకు చెందిన వారు 59 మంది, షెడ్యూలు తెగలకు చెందిన వారు ఇద్దరు, జనరల్ కేటగిరీలో 13 మంది బాలలు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.దీంతో మిగతా వంద మంది ప్రభుత్వ సాయమందక పోవటంతో ఆవేదనకు గురవుతున్నారు. అలాగే, సంక్షేమ వసతి గృహాల్లో చేర్చిన అనంతరం వారి బాగోగులపై శ్రద్ధచూపటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అనేక మంది అనాథ పిల్లలు అనారోగ్యాల బారిన పడ్డప్పుడల్లా వారికి సరైన వైద్య చికిత్స అందక ఇబ్బందులు పడుతున్నట్లు హాస్టళ్ళ కేర్టేకర్లు పేర్కొంటున్నారు వైద్య ఖర్చులకు డబ్బుల్లేక, ఉచితంగా వైద్యం అందక నానా అగచాట్లు పడుతున్నట్లు చెబుతున్నారు.కొంతమంది కోవిడ్ అనాథలకు పీఎం కేర్స్ పథకం కింద డిపాజిట్ చేసిన డబ్బుల నుంచి వచ్చే వడ్డీని వారి వైద్య ఖర్చులు, చదువుల కోసం ఖాతాల్లో ఏటా రూ. 20వేలు జమచేస్తున్నా ఆమొత్తం ఏమాత్రం సరిపోవటం లేదని అనాథ పిల్లలు వాపోతున్నారు. వీరికి వైద్య సాయమందించేందుకు ఆరోగ్యశ్రీ (ఆయుష్మాన్ భారత్) కార్డులు విధిగా అందించాలనే ఆదేశాలున్నా సగం మందికి కూడా మంజూరు చేయకపోవటంతో, అనారోగ్యాల బారినపడ్డ సందర్భాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నగరంలోని ఓ సంక్షేమ వసతి గృహంలో ఉంటూ విద్యనభ్యసిస్తున్న అనాథ విద్యార్థి వెల్లడించటం గమనార్హం.

## 6న బీరన్న బోనాలులు

**-దేవస్థాన కమిటీ అధ్యక్షులు కోరే కృష్ణ**



**టి మీడియా, జూలై 2,కరీమాబాద్ :** జులై 6న తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కరీమాబాదులో కురుమ కులస్తులు బోనాలను నిర్వహించనున్నట్లు బీరన్న దేవస్థాన కమిటీ అధ్యక్షులు కోరే కృష్ణ తెలిపారు. బుధవారం కరీమాబాద్‌లోని శ్రీ బీరన్న స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరే కృష్ణ మాట్లాడుతూ.. ప్రతి ఏటా తొలి ఏకాదశి రోజున కురుమ కులస్తులు వీరన్న స్వామికి బోనాలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వందల ఏళ్లుగా వీరన్న స్వామికి కురుమలు బోనాలను చేస్తారన్నారు. తొలి ఏకాదశి రోజున ఉదయం జాతీయ జెండాను చేతబోని కమిటీ సభ్యులు పురవీధుల గుండా వచ్చి ఆలయంలోని చెట్టుకు కడతామన్నారు. అనంతరం సాయంకాలం వేల డప్పు చప్పులతో బీరన్నల విన్యాసాలతో బోనాలను ఆలయానికి తీసుకొస్తామన్నారు. కరీమాబాదులోని బురుజు సెంటర్లో వీరన్నలు గొర్రె పిల్లను గావు పడతారన్నారు. ఈ గావును తిలకించేందుకు వందలాదిమంది జనం అక్కడకు వస్తారన్నారు. అనంతరం గావు పట్టిన గొర్రెపిల్ల దాటుతూ బోనాలు ఆలయానికి చేరుకుంటాయన్నారు. అనంతరం వీరన్న కళ్యాణం ఆలయంలో నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించి తిరిగి బోనాలు ఇళ్లకు చేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లం పద్మ, మరుపళ్ళ రవి, ఉపాధ్యక్షులు కదారి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మురికి రాజు, సహాయ కార్యదర్శి దయ్యాల సుధాకర్, కోశాధికారి నరిగ లక్ష్మణ్, ముఖ్య సలహాదారులు కంకల మల్లేశం, మండల కొమురెల్లి కోర కుమారస్వామి, బండారి రాజేశ్వర్, ఆర్గనైజర్స్ నంద నవీన్, గొట్టె సదానందం, గొట్టె మల్లేశం, కార్యవర్గ సభ్యులు కంచ తిరుపతి, వాసవి, శ్రీనివాస్, ఎమ్మె వేణు, కోరే రమేష్, అన్న శ్రీనివాస్, మురికి చిన్న రవి, కంచ మెట్టయ్య, కొమ్ము రాజు, కాటన్ సతీష్, బండారి మల్లేశం, కుల పెద్దలు, మండల రాజు, దయ్యాల పురుషోత్తం, కురుమ కులస్తులు పాల్గొన్నారు.

## కొవిడ్ వ్యాక్సిన్లతో మరణాలకు సంబంధం లేదు

**- కేంద్రం కీలక ప్రకటన**



**టి మీడియా, జూన్ 2, ఢిల్లీ బ్యూరో :** కొవిడ్ అనంతర మరణాలకు టీకాతో సంబంధం లేదని ఐసీఎంఆర్, ఎయిమ్స్ వెల్లడించాయి. కరోనా అనంతరం మరణాలు సంభవించడంపై ఈ సంస్థలు పరిశోధన నిర్వహించి వీటికి టీకాతో సంబంధం లేదని వివరించాయి. మునుపటి ఆరోగ్య పరిస్థితుల ప్రభావమే మరణాలకు గల కారణాల్లో కీలక అంశమని తెలిపాయి. కొవిడ్ మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా గుండె సమస్యలతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలను తెలిపాయి. ఈ మేరకు వాటి అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. 18-45 ఏళ్ల వయసు వారిలో ఆకస్మిక మరణాలు సంభవించడంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ), ఎయిమ్స్ పరిశోధనలు చేపట్టాయి. 2023 మే-ఆగస్టు మధ్య 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో సర్వేను నిర్వహించాయి. ఆరోగ్యంగా కన్పించినప్పటికీ 2021 అక్టోబరు నుంచి 2023 మార్చి మధ్య అకస్మాత్తుగా మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని గుర్తించినట్లు ఆయా సంస్థలు వివరించాయి. భారత్‌లోని కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితం, సమర్థవంతమైనవని, వీటివల్ల దుష్ప్రభావాలు చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే కన్పించాయని తెలిపాయి. గుండె సంబంధిత ఆకస్మిక మరణాలకు అనేక కారణాలు ఉన్నాయని, జన్యుపరమైన సమస్యలు, మునపటి అనారోగ్యాలు, జీవన శైలి ఇలా ఏవైనా కావొచ్చని అధ్యయనాల్లో తేలింది. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేవేనని స్పష్టం చేశాయి. ఆధారాలు లేకుండా చేసే ఇలాంటి ప్రచారాలు వ్యాక్సిన్లపై విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తంచేశాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని చెప్పాయి.

## నాణ్యమైన భోజనం అందించాలి

**-మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



**టి మీడియా, జూలై 2%-%పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణంలోని హోటల్లు, బార్ అండ్ రెస్టారెంట్లు వినియోగదారులకు నాణ్యమైన భోజనాలు టిఫిన్లు అందించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానా ఉదయించినట్లు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హెచ్చరించారు. పట్టణంలోని హోటల్లు బార్ అండ్ రెస్టారెంట్లను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్ రూమ్ లను పరిశీలించి పలు ఆదేశాలు జారీ చేశారు. రెస్టారెంట్లో నిల్వ ఉంచిన చికెన్, మటన్ ను గుర్తించి మిగిలిన చికెన్, మటన్ ను పారవేయాలే తప్ప వినియోగదారులకు పెట్టొద్దని ఆయన హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన రెండు హోటళ్లకు రూ. 32వేల జరిమానా విధించారు. జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు మొదటి విడతలో ఇండ్లు

నిరంతరం మానిటరింగ్ చేయాలని, పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా ఊరిలో పూరి గుడిసే లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 9 వేల కోట్ల రైతు భరోసా, 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు.

గతంలో చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ స్కూల్, సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు అవుతున్నాయని, విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని, పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించాలని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సంతోషంగా, ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు, భవిష్యత్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కుల, మత, రాజకీయలకతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెటిల్‌మెంట్ అడ్డాలుగా ఠాణాలు

- పోలీసులపై చర్యలు తీసుకోండి
- రాచకొండ సీపీకి హైకోర్టు ఆదేశం




**టి మీడియా, జూన్ 2, హైదరాబాద్ బ్యూరో :** దర్యాప్తు పేరుతో సివిల్ వివాదాలను పరిష్కరించే సెటిల్?మెంట్? అడ్డాలుగా పోలీస్‌స్టేషన్లు మారుతున్నాయని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. దర్యాప్తు చేయడాన్ని కోర్టులు అడ్డుకోవని, ఈ దర్యాప్తు పేరుతో సెటిల్?ంట్ అడ్డాలుగా మార్చడం సరికాదని స్పష్టం చేసింది. సివిల్? వివాదాల్లో పోలీస్? సిబ్బంది జోక్యం చేసుకోకుండా సమావేశాలు నిర్వహించాలని, వారిపై చర్యలు తీసుకుని ఇతరులకు సందేశం ఇవ్వాలని ఆన్?ౖన్‌ద్వారా విచారణకు హాజరైన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబుకు సూచించింది. పోలీసు విధులకు సంబంధించి మార్గదర్శకాలు జారీచేసి వెబ్‌సైట్‌లో, పోలీసుస్టేషన్లలో ఉంచేలా చర్యలు తీసుకోవాలని డీజీపీకి సూచించింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగోల్ బండ్లగూడలోని ఓ ఇంటి వివాదంలో పోలీసులు జోక్యం చేసుకుంటున్నారంటూ పి.సుదర్శన్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ రూ. 55 లక్షలు చెల్లించి సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవాలని పోలీసులు బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో జోక్యం చేసుకోవద్దని సివిల్ కోర్టు ఇంజంక్షన్ ఉత్తర్వులున్నా, ప్రతివాదులైన ప్రైవేటు వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదుపై 19వ తేదీన పిటిషనర్‌ను పిలిపించి ఉదయం నుంచి రాత్రి వరకూ స్టేషన్‌లో ఉంచారని వివరించారు. ఈ విషయంలో జోక్యం చేసుకోవద్దని సివిల్ కోర్టు ఇంజంక్షన్? ఉత్తర్వులున్నప్పటికీ, ప్రైవేట్ ప్రతివాదులు దాఖలు చేసిన ఫిర్యాదుపై 19వ తేదీన పిటిషనర్‌ను పిలిపించి ఉదయం నుండి రాత్రి వరకు స్టేషన్‌లో ఉంచారని వివరించారు.

**విచారణ వాయిదా**

హోంశాఖ తరపు న్యాయవాది మహేశ్? రాదె వాదనలు వినిపిస్తూ ఫిర్యాదుపై సెక్షన్ 35 కింద నోటీసులు జారీ చేశామన్నారు. దర్యాప్తులో భగంగా స్టేషన్?కు పిలిపించామన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి నోటీసుల పేరుతో ఒక వ్యక్తిని రోజంతా నిర్బంధించే అధికారం లేదన్నారు. 19వ తేదీ ఉదయం 9 నుంచి రాత్రి 10 గంటల వరకూ స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజీని సమర్పించాలని ఆదేశిస్తూ విచారణను వచ్చే వారానికి వాయిదా వేశారు. కేసు విచారణకు నాగోల్ సీఐ వ్యక్తిగతంగా హాజరయ్యారు.



## ప్రజల మన్ననలు పొందాలి

**-ఎమ్మెల్యే కే.పి.వివేకానంద్**

**టీ మీడియా, జులై 2,మేడ్చల్:**రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత శ్రీ ఎత్తారు మరయ్య పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కె.పి.వివేకానంద్ సమక్షంలో స్థానిక నాయకులు, సంఘ ప్రతినిధులు అభిమానుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరయ్య కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. “మీ సేవా ప్రయాణం భగవంతుని ఆశీర్వాదంతో, ప్రజల మద్దతుతో మరింత విస్తరించి, సమాజంలో మరింత గుర్తింపు పొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూధిమెట్ల సోమేష్ యాదవ్ , 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , 126 డివిజన్ సీనియర్ నాయకులు వేణు యాదవ్ , వార్డు సభ్యులు సిద్ధికి, నిజాంపేట సీనియర్ నాయకులు సాంబశివా రెడ్డి , స్వామి మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సంఘ ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.